

# హైదరాబాద్ వార్త

# సవాల్‌గా ఓల్డ్ సిటీ మెట్రో



మెట్రో అలైన్‌మెంట్ దారుల్‌షిఫా నుంచి శాలిబండ మీదుగా ఫలక్‌నుమ వరకు వెళ్తోంది. రహదారి తక్కువ విస్తీర్ణంలో ఉండగా, భూగర్భంలో పైప్‌లైన్‌లు, కేబుళ్ళు, పురాతన వరద కాలువలున్నాయి. వీటిని తొలగిస్తే కొత్త సమస్యలు ఎదురయ్యే ప్రమాదముంది. నష్టం జరగకుండా పనులు చేయాలంటే స్తంభాల అలైన్‌మెంట్‌లో మార్పులు చేయాల్సి ఉంటుంది. ఇదీ పెద్ద సవాల్‌గా మారింది. స్తంభం స్థానాలు మార్చడమా లేదా అక్కడ ఉన్న యుటిలిటిస్‌ను తరలించడమా అనే చర్చ జరుగుతోంది. అన్ని ప్రత్యామ్నాయాలను అధికారులు పకడ్బందీగా సిద్ధం చేస్తున్నారు.

**పాతబస్తీకి మెట్రో తీసుకురావడానికి జరుగుతున్న ప్రయత్నాలు ముందుకు సాగేనా?**

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : పాతబస్తీకి మెట్రో తీసుకురావడానికి జరుగుతున్న ప్రయత్నాలు బడ్జెట్ సమావేశాల అనంతరం పురోగతి సాధిస్తోంది. ఈసారి బడ్జెట్‌లోనూ రూ.500 కోట్ల నిధులు పాతబస్తీ మెట్రో పనులకు కేటాయించడంతో పాటు అసెంబ్లీ వేదికపై మంత్రి కెటిఆర్ హామీ ఇవ్వడంతో ఇప్పుడు అందరి దృష్టి పాతబస్తీ మెట్రోపై పడింది. అయితే ఈ మెట్రోపై జరిగిన సర్వేలో పాతబస్తీ మీదుగా మెట్రో వెళ్ళేదారిలో ఎక్కువ భాగం భూగర్భంలో పైపులు, కేబుళ్ళను గుర్తించారు. వీటినీ అధిగమించి ఏ మేరకు మెట్రో పనులకు శ్రీకారంచుడుతారోనని స్థానికులు ఎదురుచూపులు చూస్తున్నారు. పాతబస్తీవరకు మెట్రోకు ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేయడంతో పనులు ప్రారంభించడానికి హెచ్‌ఎంఆర్ సన్నద్ధమై అందుకు అనుగుణంగా ఎంజిబిఎస్ నుంచి ఫలక్‌నుమ మధ్య గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్(జీపీఆర్) సర్వే ద్వారా రోడ్డు తవ్వకుండానే భూగర్భంలో రాళ్ళు, పైపులు, కేబుల్స్ ఎక్కువ సంఖ్యలో ఎక్కడ ఉన్నాయి, ఏ మేరకు ఉన్నాయనేదానిపై అంచనాకువచ్చారు. అలైన్‌మెంట్ మార్గంలో పెద్దఎత్తున మంచినీరు, వరదనీటి పైపులు, విద్యుత్తు, ఇతర కేబుళ్ళు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మెట్రో స్తంభాలు వేసేందుకు ఇదే పెద్ద సవాల్ గా మారింది. సేకరించే ఆస్తుల్లో ప్రార్థనా స్థలాలు కూడా ఎక్కువ భాగం ఉన్నాయి. ఈ రెండు పనులు పూర్తిచేస్తేనే మెట్రోకు అడుగు ముందుకు పడే అవకాశం ఉంటుంది. ప్రధానంగా ఎంజిబిఎస్ నుంచి ఫలక్‌నుమ మధ్య మిగిలిన మెట్రో పనులు పూర్తి చేయాలంటే రూ.2వేల కోట్ల వరకు నిధులు అవసరం అవుతాయి. రూ.500కోట్లు ప్రభుత్వం ఇప్పటికే కేటాయించగా ప్రభుత్వం ఎప్పుడు అనుమతులు అప్పుడు పనులను ఎల్ అండ్ టి మెట్రో పూర్తి చేయాల్సి ఉంటుంది. అలైన్‌మెంట్ వివాదంపై గతంలో సర్కార్ త్వరగా నిర్ణయం తీసుకోకపోవడంతో 5.5.కి.మీ వదిలేసి 69 కి.మీ పనులను మాత్రమే పూర్తి చేశారు. ప్రభుత్వ నిధులిస్తే పనులు ప్రారంభిస్తామని సంస్థ ఇప్పటికే తమ అంగీకారాన్ని తెలిపింది. చిన్న మార్గమే అయినా వెయ్యికిపైగా ఆస్తులు సేకరించాల్సి ఉండగా ఇందులో వివాదాస్పదంగా ఉన్న మతపరమైన కట్టడాలు ఎక్కువగా ఉన్నాయి. మార్కింగ్ చేసినంత వరకు వీటిని తొలగించడం ఎల్ అండ్ టికి పెద్ద సవాల్‌గా మారింది. సర్కార్ చొరవతోనే ఇది సాధ్యమవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక్కడ భవనాలు చాలావరకు కూలిపోయే దశలో ఉండగా, ఆస్తుల సేకరణ చేపడితే ఆయా యజమానులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని మెట్రోవర్గాలు అంటున్నాయి.

## స్క్రాప్ గోదాంలో అగి ప్రమాదం

### పది మందికి తీవ్ర గాయాలు

చార్మినార్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : గగన్‌పహాడ్ ఓ స్క్రాప్ దుకాణంలో పేలుడు దాటికి 10 మందికి తీవ్ర గాయాలైన సంఘటన శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గగన్‌పహాడ్‌కు చెందిన యజమాని మహ్మద్ బాబుద్దీన్ గగన్‌పహాడ్‌లో ఎస్ఎస్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో స్క్రాప్ గోదాంనడు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఆ స్క్రాప్ దుకాణంలో పేలుడు జరిగి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అందులో ఉన్న 10 మంది యువకులు మంటల్లో చిక్కుకొని తీవ్ర గాయాలపాలైయ్యారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. గాయాలపాలైన 10 యువకులను ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్సను అంజేస్తున్నారు. ఎవరికి ప్రాణ నష్టం జరగక పోవడంతో అందురూ ఊపిరి పీల్చుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అనారోగ్యంతో మాజీ కార్పొరేటర్ విద్యాధర్ అగర్వాల్ మృతి



చార్మినార్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : చార్మినార్ నియోజక వర్గం ఘాన్సీ బజార్ ప్రాంతానికి చెందిన మాజీ కార్పొరేటర్ విద్యాధర్ అగర్వాల్ శనివారం రాత్రి మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విద్యాధర్ అగర్వాల్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆదివారం ఉదయం ఆయన అంత్యక్రియలు పురానాపూల్ స్మశానవాటికలో జరిగాయి. మాజీ కార్పొరేటర్ విద్యాధర్ అగర్వాల్ మృతి పట్ల బిఆర్ఎస్ నాయకులు సుంకరి రవీందర్, గోపి యాదవ్, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, మాజీ కార్పొరేటర్‌లు రామ్‌నారాయణ్ యాదవ్, మహ్మద్ గౌస్, టిడిపి నాయకులు నావల్ కిషోర్ అగర్వాల్, వెంకట్‌రాములు గౌడ్, బిజెపి నాయకులు ఉమా మహేందర్, భజరంగ్ శర్మతో పాటు పలువురు నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. 2003 సంవత్సరంలో గుల్జార్‌హౌస్ డివిజన్ నుండి విద్యాధర్ అగర్వాల్ టిడిపి కార్పొరేటర్‌గా ఎన్నికల్లో గెలిచారు. కాగా విద్యాధర్ అగర్వాల్‌లు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

## కిటకిటలాడిన మల్లన్న సన్నిధి

### 4వ వారానికి తరలివచ్చిన వేలాది మంది భక్తులు

కొమురవెల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రం 4వ అదివారం సందర్భంగా భక్తులు భారీగా తరలిరావడంతో రద్దీ నెలకొంది. 4వ అదివారం సందర్భంగా 35 వేల మంది భక్తులు మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్లు ఈవో బాలాజీ తెలిపారు. స్వామి వారి సన్నిధిలో తమ మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు శనివారం ఉదయం నుంచి మల్లన్న క్షేత్రానికి చేరుకున్నారు. భక్తులు ప్రైవేటు,అలయ నిర్వహణలో ఉన్న దాతల గదులను అద్దెకు తీసుకుని రాత్రికి బస చేశారు. అనంతరం అదివారం వేకువ జామునే నిద్రలేచి కోనేటీలో పవిత్ర స్నానాలు అచరించారు.స్వామి వారి దర్శించుకోవడంతో పాటు బలిజే మేడలమ్మ, గొల్ల కేతమ్మ, గుట్టపై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, బోనం, ఒడి బియ్యం, కేశ ఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు తదితర మొక్కులు తీర్చుకోవడంతో పాటు కొరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు. స్వామి వారి దర్శనం కోసం వస్తున్న భక్తులకు ఎలాంట ఇబ్బందులు తలెత్తకుండా అలయ ఈవో బాలాజీ, చైర్మన్ గీస బిక్షపతి, అడిషనల్ డీసీపీ సందెపొగు మహేందర్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. డీసీపీ అడ్మిన్ మహేందర్ అధ్వర్యంలో హుస్నాబాద్ ఏసీపీ సతీస్ నేతృత్వంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సీఐలతో పాటు కొమురవెల్లి, చేర్యాల, మద్దూరు, ఎస్ఐలు చంద్రమోహన్, భాస్కర్‌రెడ్డి, నారాయణ తదితరులు బందోస్తు నిర్వహించారు.

## మారథాన్ రన్నింగ్ పోటీలు విజయవంతం

హుస్నాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : మూడో ఎడిషన్ అఫ్ మారథాన్ రన్నింగ్ పోటీలు హుస్నాబాద్ రన్నింగ్ అసోసియేషన్, పోలీసుశాఖ సహకారంతో హుస్నాబాద్ పట్టణంలో యువతి, యువకులను ప్రోత్సహించేలా ఏసీపీ సతీష్, సీఐ కిరణ్, ఎస్ఐ మహేష్‌కుమార్ అక్కన్నపేట వివేక్, కోహెడ నరేందర్‌రెడ్డి గ్రామ పోలీసు అధికారులు గ్రామాలలో తిరిగి గత 15 రోజుల నుంచి 5కే, 10కే, 21కే రన్నింగ్ పోటీలు నిర్వహించి యువతను ప్రోత్సహిస్తున్నారని హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్‌కుమార్ అన్నారు. అదివారం హాఫ్ మారథాన్ రన్నింగ్ పోటీలను సిద్దిపేట సీపీ ఎన్.శ్వేతతో కలిసి జెండా ఊపి అయన ప్రారంభించారు.

## మాంసం కోసే ముందు నాణ్యత ఎంత ఉంది?

**జీవాలను కోసేముందు ఆరోగ్య పరీక్షలు చేయడం లేదు ■ ఏ ఏటికి ఆయేడు కోట్లలో పెరిగిపోతున్న విక్రయాలు**



హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : జీవాలను కోసే ముందు ఆరోగ్య పరీక్షలు చేయడం లేదు, ఫలితంగా మాసం నాణ్యతలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మేక, గొర్రె, కోడి లేదా ఇతర ఏ జంతువు మాంసమైనా ఖరీదు చేసే ముందు వాటికి ఆరోగ్యపరీక్షలు చేయించారా? అని మాంసం దుకాణం యజమానిని అడిగితే సమాధానం చెప్పే పరిస్థితిలో ఉండడు. మరీ ముఖ్యంగా ఎందుకు పరీక్షించాలి? ఎదురు ప్రశ్న వేసే పరిస్థితి కూడా సదరు వ్యక్తులకు ఎదురుకావచ్చు. కాని మాంసం అమ్మేవారికి కొన్ని నిబంధనలు ఉంటాయనే విషయం వారికి అవగాహన లేకపోవడం, అధికార యంత్రాంగం సదరు వ్యక్తులకు అవగాహన కల్పించకపోవడం వల్ల మాంసం విక్రయాల్లో నాణ్యత లోపించడం వంటి సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం విధించిన నియమనిబంధనలను అనుసరించి ఒక్కో పశువైద్యుడు రోజుకు 8 గంటల విధుల్లో 96 గేదెలు లేదా దున్నపోతులు లేదా 200 గేదెలు లేదా గొర్రెలు లేదా వెయ్యి కోళ్ళకు ఆరోగ్య పరీక్షలు చేయగలరు. ఈ పరిమితి ప్రకారం వారు పరీక్షలు చేసిన తర్వాతనే వాటిని కోసి మాంసం నాణ్యమైందని ధృవీకరించిన తర్వాతనే వారు ఇచ్చే ధృవీకరణ పత్రం తీసుకుని విదేశాలకు ఎగుమతులు చేయాలనే నిబంధనలను భారత వ్యవసాయ, శుద్ధి చేసిన ఆహారోర్పత్తు ఎగుమతుల అభివృద్ధి మండలి(అపెడా) గతంలోనే కొన్ని మార్గదర్శకాలను రూపొందించి జారీ చేసింది. కాని మండలి జారీ చేసిన నిబంధనలను దేశవ్యాప్తంగా మాసం విక్రయిస్తున్న దుకాణాల్లో మాత్రం అమలు చేయడం లేదు. మాంసం ప్రియులు ఎప్పుడెప్పుడు ఆదివారం వస్తుందా అని కంట్లో వత్తులు వేసుకుని ఎదురుచూపులు చూస్తుంటారు. మరికొందరైతే వారంతో పని లేకుండా చికనో, మటనో నిత్యకృత్య ఆహారంగా తీసుకుంటూనే ఉంటారు. కాని సదరు వ్యక్తులు తాము ఖరీదు చేసే మాంసం కల్తీదా నాణ్యమైందా అనేది సందేహాస్పదమే. ఖరీదు చేసే ముందు నాణ్యమైందా అనే ప్రశ్నకు సందేహమే అని సమాధానిస్తోంది. భారత వ్యవసాయ, శుద్ధి చేసిన ఆహారోర్పత్తు ఎగుమతుల అభివృద్ధి మండలి ఇటీవల వెల్లడించచిన అధ్యయనంలో జీవాలను కోసేముందు ఆరోగ్య పరీక్షలు చేయడం లేదని, విదేశాలకు మాసం ఎగుమతి చేస్తున్న పెద్ద పశువధశాలల్లో మాత్రమే ఆయా జీవాలకు పోస్టుమార్టం నిర్వహించి 'నాణ్యత ధృవీకరణ పత్రం' ఇవ్వడం ఆనవాయితీ. ఎందుకంటే విదేశాల్లో మాంసం ఎగుమతి చేసేవారికి ధృవీకరణ పత్రం చాలా అవసరం. ఈ పత్రం ద్వారానే విదేశాల్లో విక్రయాలను ఎగుమతి చేయాల్సిన అవసరం ఉంటుంది. విదేశాల్లో మాసం కొనేవారు, తినేవారు తీసుకుంటున్న జాగ్రత్తలు ఇక్కడున్న మనం మాత్రం అటువంటి చర్యలు తీసుకోవడం లేదు. కాని హైదరాబాద్‌లో ధృవీకరణ పత్రాలు ఇవ్వాల్సిన పశువైద్యులు సరిపోయేంతలేరని మండలి గుర్తించింది. ఈ విషయంలో జాతీయ వ్యవసాయ పరిశోధన, నిర్వహణ సంస్థ (నార్మ్)తో కలిసి విధానపత్రం రూపంలో ఎన్ఎంసి తాజాగా కేంద్ర ప్రభుత్వానికి పంపింది. ఇందులో ప్రధానంగా దేశంలో రోజుకు వధకు గురవుతున్న జీవాల నాణ్యత తనిఖీలకు అవసరమైనంత మంది పశువైద్య సిబ్బందిని ఇప్పటికిప్పుడు సమకూర్చుకోవడం కష్టసాధ్యమని, ఈ నేపథ్యంలో 'మాంసం తనిఖీ ఇన్‌స్పెక్టర్' పోస్టులను సృష్టించి అందుకవసరమైన మానవ వనరుల కోసం శాస్త్రీయ శిక్షణ ఇవ్వాలని కేంద్రానికి సూచించింది. నాణ్యత అంశంతోపాటు రోజువారీగా జరిగే మాంసం విక్రయాలు, దాంతో జరుగుతున్న వ్యాపారం, పశువైద్యుల కొరత తదితర ఆసక్తికర గణాంకాలను అందులో పొందుపరిచింది.

కాగా 2022లో నిర్వహించిన జాతీయ నమూనా సర్వే ప్రకారం దేశంలో 15 ఏళ్ళకు మించిన వయస్సున ప్రజల్లో 71శాతం మంది మాంసాహారులేనని వెల్లడైంది.కాని ఇదే సంవత్సరంలో రూ.2లక్షల కోట్ల విలువైన మాంసాన్ని ప్రజలు కొనుగోలు చేయగా, ఈ ఏడాది అది కాస్తా రూ.6లక్షల కోట్ల అంచనా ఉండవచ్చని అంచనా. అన్నింటికన్నా మేక లేదా గొర్రె మాంసమే ఖరీదైంది. దీని సగటు ధర కిలోకు రూ.700 నుంచి రూ.900 దాకా ఉంది. హైదరాబాద్‌లో ప్రస్తుతం అది కాస్తా రూ.800 చొప్పున అమ్ముతుండగా కోడి మాంసం రూ.240కిచేరింది. ప్రజల్లో 90శాతం మంది అసంఘటిత రంగంలోనే మాసం ఖరీదు చేస్తున్నారు. అన్నిరకాల ఆహార పదార్థాలను ఒకప్పుడు చిల్లరగా అమ్మేవారు,వాటిని ఇప్పుడు ప్రత్యేక బ్రాండ్ సృష్టించి ఆన్‌లైన్‌లో ప్యాకేట్ల రూపంలో అమ్ముతున్నారు. మాంసాన్ని మాత్రం ఇలా ఆన్‌లైన్‌లో ప్యాకేట్ల రూపంలో కొనడానికి ప్రజలు ఇష్టపడటం లేదు. నేరుగా దుకాణానికి వెళ్లి అప్పటికప్పుడు కోయించుకుని కొనుగోలు చేస్తున్నారు. శివారు ప్రాంతాల్లో కొందరు అమ్మకందారులు నాసిరకం చెందిన మాంసం అమ్ముతున్న పట్టించుకునేవారు కానరావడం లేదు. అనారోగ్యానికి గురైన జీవాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటి మాంసాన్ని ఎక్కువ ధరకు వినియోగదారులకు అంటగడుతున్నారు.

## అధ్యక్ష, కార్యదర్శి పదవులకు నామినేషన్లు

పురానాపూల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: హారిజన అభ్యుధయ సంఘం బస్తీ కమిటి ఎన్నికలకు ఆదివారం 6మంది అధ్యక్ష పదవికి, ఇద్దరు కార్యదర్శి పదవికి నామినేషన్లు దాఖాలు చేసినట్లు ఎన్నికల కమిటి ప్రతిని ధులు ఎం.ప్రభా కర్, ఎ.నాగరాజ్,పి.మహేందర్, సిహెచ్. యాదగిరిలు తెలిపారు. ఆదివారంతో ఎన్నికల నామి నేషన్ల ఘ ట్టం పూరైనట్లు వారు తెలిపారు.సోమవారం నామినేషన్ల విత్‌డ్రా, అభ్యర్దులకు గుర్తింపులను కేటాయించడం జరుగు తుందన్నారు. అధ్యక్ష పదవికి దండు సురేందర్‌మాదిగ, ఒంగూరినాగయ్య, బీమనపల్లి ప్రభాకర్, ఎంపి సదానంద్, జీడిమెడ్ల దశరత్,సందాపు శ్రీనివాస్ నామినేషన్లుదాఖాలు చేశారు.ప్రధాన కార్యదర్శి పోటికి పెంజర్ల శ్యామ్‌కుమార్, మామిడి శ్రావణ్ కుమార్‌లు నామి నేషన్లు అందచేసినట్లు వారు తెలిపారు.ఈ సమా వేశంలో ఎన్నికల ప్రతినిధులు జి.సాయికిషోర్, యు.నందకుమార్, ప్రేమ్‌కుమార్, కె.బాల్‌రాజ్, మురళీకృష్ణచిన్నబాయ్, ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు



ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

ఉప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా హిందుస్తానీ వోకల్, కర్నాటిక్ వోకల్, సితార్, కథక్, కూచిపూడి నృత్యాలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. శ్రీ వివేక్ వర్ధిని సంగీత్ మహా విద్యాలయ శిష్యులు హిందుస్తానీ గాత్ర కచేరి సంధ్య, సాయిబేల, భజన్ ఉషశ్రీ, త్యాగరాజ కీర్తనలు, సంజీవ్ పవర్ సితార్ వాయిద్యం, కదక్ కూచిపూడి నృత్య ప్రదర్శనలలో గురు వందన, శ్రీ కృష్ణ శరణం మామ, బ్రహ్మాంజలి, ముద్దుగారే యశోధ, శ్రీ విఘ్నరాజాం, భజయేం అంశాలను ప్రదర్శించారు. ఆదివారం సెలవు దినం ఉండడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని శిల్పారామం అధికారులు తెలిపారు.

## కేంద్రమంత్రి రాందాస్ అథవాలే నుంచి ఎలాంటిల ఫోన్ కాల్స్ రాలేదు

### ఒయు విసి ప్రొ.రవీందర్ యాదవ్

తార్నాక, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అథవాలే నుంచి తనకు ఎలాంటిల ఫోన్ కాల్స్ రాలేదని ఒయూ వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్ ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. కేంద్ర మంత్రితో మాట్లాడేందుకు తాను నిరాకరించినట్లు వచ్చిన వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని...కొద్ది మంది కావాలనే తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు.గుర్తు తెలియన ఓ నెంబర్ నుంచి తనకు 4వ తేది తెల్లవారు జాము 12 గంటల 14 నిమిషాలకు ఓ ఫోన్ కాల్ వచ్చిందని ఎదుటి వ్యక్తులు ఎవరో గట్టిగా నవ్వుతున్నారని అందుకే వెంటనే కాల్ కట్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ మధ్య కాలంలో కొద్ది మంది వ్యక్తులు తనకు గుర్తు తెలియని నంబర్ల నుంచి ఫోన్ కాల్స్ చేస్తున్నారని ఇది కూడా అదే కోవకు చెంది ఉంటుందని భావించానని వివరణ ఇచ్చారు. వాస్తవంగా కేంద్రమంత్రి తనకు కాల్ చేసేందుకు ప్రయత్నించినట్లు అయితే వివరణ ఇస్తామని ఆయన పట్ల తమకు గౌరవం ఉందని వెల్లడించారు. దశాబ్దాలుగా రాజనీతి శాస్త్ర అధ్యాపకుడి గా పని చేస్తున్న తనకు అధికార వ్యవస్థల పట్ల అచంచల గౌరవం, విశ్వాసం ఉందన్న వైస్ చాన్సలర్ తనపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## నేడే ఆర్‌బిఐ ఎదుట సిపిఐ నిరసన ప్రదర్శన

సైఫాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: అదానీ కుంభ కోణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సోమవారం వందలాది మంది సిపిఐ కార్యకర్తలతో సైఫాబాద్‌లోని రిజర్వ్ బ్యాంక్ ఎదుట ఉదయం 12 గంటలకు నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈతి నర్సింహా తెలిపారు. ఈ ప్రదర్శ నలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పూనంనేని సాంబశివ రావుతోపాటు రాష్ట్ర నాయకులు నగర నాయకులు పాల్గొంటారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## 7వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు

### జాబ్‌మేళా సక్సెస్‌తో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఉత్సాహం



ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సంకల్పంతో నిర్వహించిన జాబ్‌మేళాకు అపూర్వ స్పందన లభించిందని సహకరించిన ప్రతిఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన జాబ్‌మేళా కార్యక్రమంలో సుమారు 25వేల మంది అభ్యర్థులు పాల్గొన్నారని, అందులో శనివారం రాత్రి వరకు 1264 మందికి అప్పటికప్పుడు నియమకపత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మరో 6వేల మందికి వాట్సాప్ ద్వారా నియమకపత్రాలు పంపించామన్నారు. మరో పది రోజుల్లో మరో 6వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. సుమారు 70 శాతం మంది ఎల్బీనగర్ నియోజకవర్గం అభ్యర్థులు, మిగతా 30 శాతం ఇతర రాష్ట్రాల వారికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. అయితే ఉద్యోగం రాలేదని మిగతావారు ఎటువంటి బెంగ పడకుండ వద్దని సూచించారు. రాబోయే రోజుల్లో మిగతా వారికి కూడా ఉద్యోగం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పదవ తరగతి, ఇంటర్లో పాస్, ఫెయిల్ అభ్యర్థులు తమకు ఉద్యోగం రాదని బెంగపడేవారని, కానీ జాబ్‌మేళాలో వారికి కూడ ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. వారికి రూ.10వేల వేతనమే కాకుండా, ఈఎస్ఐ, పిఎఫ్, టీఏ కూడా ఇస్తామని కంపెనీ వారు భరోసా ఇచ్చారని తెలిపారు. భవిష్యత్‌లో యువత తమ కాళ్ళ మిద తామే నిలబడగలం అనుకున్న వారికి ఒక భరోసా లభించిం దన్నారు. నియోజకవర్గంలో మరోసారి జాబ్‌మేళా ఎర్పాటు చేసి మిగిలిన నిరుద్యోగ యువతకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జాబ్‌మేళా సక్సెస్‌తో తనలో రెట్టింపు ఉత్సాహం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ, సహకారాలు అందించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కి, మాజీ కార్పొరేటర్లకు, పలువిభాగాల చైర్మన్లకు, సీనియర్ నాయకులకు, డివిజన్ అధ్యక్షులకు, మహిళా అధ్యక్షురాళ్లకు, మాజీ అధ్యక్షులకు, పలు విభాగాల కమిటీ సభ్యులకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు, వాలంటీర్లకు, వివిధ కంపెనీ మేనేజర్లకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎండలు మండుతున్నాయి



హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : నగరంలో ఎండలు మండిపోతున్నాయి. ఒకవైపు రాత్రి పూట చల్లటి గాలులు.. మరోవైపు పగటివేళ భానుడి ప్రతాపం.. గత రెండు మూడు రోజులుగా ఇదీ వాతావరణ పరిస్థితి. వారం రోజుల క్రితం వరకు చలితో గజగజ వణికిపోయిన నగరవాసులు ప్రస్తుతం ఎండ వేడిలో సతమతమవుతున్నారు. రోజూ రాత్రి 10 నుంచి మరుసరి రోజు ఉదయం 8 గంటల వరకు కాస్త చలి ఉంటున్నప్పటికీ ఉదయం 9 దాటిన తర్వాత నుంచి ఎండలు పెరుగుతూ వస్తున్నాయి. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాధారణం కంటే రెండు మూడు డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదివారం 34.5 డిగ్రీల సెల్సియస్ నమోదు అయింది. గతేడాది మార్చి రెండో వారం నుంచి ఎండలు ప్రారంభం కాగా..ఈసారి ముందే ఉష్ణోగ్రతలు పెరగడంతో అవస్థలు పడుతున్నారు. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత ఏ మేరకు పెరిగిపోతుందోనని ఆందోళనకు గురవుతున్నారు.ఏప్రిల్, మే నెలలో ఈసారి రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పుడే ఎండ కాలం వచ్చిన ట్లుగా పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతుం డటంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. ఈ ఏడాదిలో ఆదివారం అత్యధిక కరెంటు వినియోగం నమోదు కాగా.. గతేడాది ఇదే రోజుతో పోలిస్తే వినియోగం 20 శాతం పెరిగింది. ఫిబ్రవరి రెండో వారంలోనే పరిస్థితి ఇలా ఉంటే.. ఈసారి వేసవిలో వినియోగం ఏకంగా 8 కోట్ల యూనిట్లకు చేరుకోనున్నదని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో 2,700 మెగావాట్లకు చేరింది.

## మహిళపై అత్యాచారం.. హత్య

బేగంబజార్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: గుర్తు తెలియని వ్యక్తులు ఓ మహిళపై ఆత్యాచారానికి పాల్పడి హత్యచేసిన సంఘటన శనివారం రాత్రి బేగంబజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ నరేందర్ కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన షేక్ సలీమా (30) బతుకు దెరువు కోసం 2015 నగరానికి వచ్చిన జీవన సాగిస్తుంది. శనివారం గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఆమెను ఫీల్‌ఖానాలో ఓ ప్రాంతానికి తీసుకువెళ్లి ఆత్యాచారానికి పాల్పడి హత్యచేసి వదిలి వేసి వెళ్లిపోయారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహానికి శవ పంచనామా జరిపి మార్చురీకి తరలించి ఉస్మానియా మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఈ కేసును బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ శంకర్ దర్యాప్తు చేస్తున్నారు. కాగా సిసి పుటేజ్‌లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.



మాదాపూర్ డిసిపి శిల్పవల్లి, రేణుకాఫారక్ ప్రారంభించిన బాలిక మేలుకో బాలికల సాధికారత కోసం సేవా భారత ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగిన రన్ ఫర్ గర్ల్ చైల్డ్

## వాలెంటెన్స్ డేను బహిష్కరించాలి

### భజరంగ్‌దళ్ డిమాండ్

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 12ప్రభాతవార్త: విదేశీ సంస్కృతి అయిన వాలెంటైన్స్ డేను ప్రతిఒక్కరు బహిష్కరించాలని భజరంగ్‌దళ్ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆదివారం కోఠి ఆంధ్రాబ్యాంకు చౌరస్తాలో భజరంగ్‌దళ్ ఆద్వర్యంలో వాలెంటెన్స్ డే గ్రీటింగ్ కార్డులను దగ్ధం చేశారు. ఫిబ్రవరి 14వ జరుపుకునే వాలెంటెన్స్‌డేను నిరసిస్తూ భజరంగ్‌దళ్ నాయకులు పెద్ద ఎత్తున్న నినాదాలు చేశారు. ఇలాంటి సంస్కృతిని వ్యాపారుస్తులు కూడా ప్రొత్సహించవద్దని కోరారు. వాలెంటెన్స్ డే రోజు జరుపుకునే వారికి భజరంగ్‌దళ్ ఆద్వర్యంలో కౌన్సిలి ంగ్ ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారింది

### డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి

తార్నాక, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరంలా మారిందని దీని ద్వార ఎంతో మందికి మేలు జరుగుతుందని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. తార్నాకలోని క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో ప్రజలకు నేనున్నానని బరోసానిస్తూ ఎంతో మంది వైద్యానికి ఆర్థిక సహాయం అందజేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఖాజీ పాష, యాఖుబ్ షరీఫ్, జాంగీర్, పలువురు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం: చింతల




ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: పరిశుభ్రమైన వాతావరణంతోనే సంపూర్ణఆరోగ్యం లభిస్తుందని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛభారత్‌ను ఒక మహోద్యమంగా ప్రధాని మోడీ దేశమంతా ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. చేత్తను తడి, పొడి చెత్తగా విడదీసి వేరువేరు చెత్త కుండిలలో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేందర్‌యాదవ్, నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి: కార్పొరేటర్ రాధా

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి సూచించారు. డివిజన్‌లోని మార్గదర్శికాలనీలో సిసి రోడ్లు, వాసవికాలనీ అష్టలక్ష్మి దేవాలయం ముందు బీటి రోడ్డు పనులను శనివారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

## న్యాయవాద వృత్తిలో నీతి, నిజాయితీగా ఉన్నప్పుడే రాణిస్తారు

### జస్టిస్ విజయసేన్‌రెడ్డి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: న్యాయవాద వృత్తిలో నీతి, నిజాయితీగా ఉన్నప్పుడే ఆ వృత్తిలో గొప్ప గుర్తింపు లభిస్తుందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.విజయసేన్‌రెడ్డి అన్నారు. బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో పడాల రాంరెడ్డి(పిఆర్ఆర్) న్యాయకళాశాల వార్షికోత్సవ సభ జరిగింది. ముఖ్యఅతిధిగా జస్టిస్ విజయసేన్‌రెడ్డి హాజరై అభ్యర్థులకు సర్టిఫికేట్లను తెలంగాణ రాష్ట్ర హైయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రితో కలిసి సర్టిఫికేట్లను ప్రదానంచేసిన అనంతరం ప్రసంగించారు. న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రమైందని, కష్టపడితేనే విజయం వరిస్తుందని, ప్రణాళికాబద్దంగా చదవాలన్నారు. తాను కూడా ఇదే కళాశాలలో చదువుకోవడం జరిగిందని, 20 సంవత్సరాల కష్టం ఫలితంగానే నేడు ఈస్థాయిలోకి రావడం జరిగిందని, సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలని, పుస్తకాల ద్వారా మరింత జ్ఞానం పొంది ఈ వృత్తిలో రాణించాలన్నారు. ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ నేడు న్యాయవాద వృత్తికి మరింత ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల కార్యదర్శి పి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.విజయకల్యాణి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దుబ్బాక, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతేలో సైకిలిస్టును బైక్ ఢీ కొట్టడంతో బుచ్చయ్య(60) తీవ్ర గాయలకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. బుచ్చయ్య సైకిల్‌పై మోతే గ్రామం వైపు వస్తుండగా చిట్టాపూర్ వైపు బైక్‌పై అతివేగంగా అజాగ్రత్తగా వెళ్తున్న హరీష్ వచ్చి ఢీ కొట్టడంతో తీవ్ర గాయలకు గురైన సైకిలిస్టు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

## రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరను అందించాలి



హమాలీలకు దుస్తులు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ ఇంచార్జ్ అజం అలి, చైర్‌పర్సన్ అనితా నాయక్ తదితరులు

మలక్‌పేట్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరను అందించడానికి కృషి చేయాలని మలక్‌పేట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ అజం అలి పేర్కొన్నారు. మలక్‌పేట్ మహబూబ్ మాన్షన్ మార్కెట్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితా నాయక్, డైరెక్టర్లతో కలిసి హమాలీలకు ఆయన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయం అని పాలక వర్గాన్ని కొనియాడారు. చైర్‌పర్సర్ అనితా నాయక్ మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని చెప్పారు. నగర మార్కెట్ కమిటీ పరిదిలోని మార్కెట్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆధునికరిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూమేష్, హమాలి సంఘం చేగూరి వెంకటరమణ, ఎస్‌జీఎస్ దామోదర్, గ్రేడ్ ..3 కార్యదర్శి రవీందర్‌రెడ్డి, డైరెక్టర్లు బట్కోరి విద్యానందర్, మైల రవికాంత్, రాము యాదవ్, సల్మాన్ ఖాన్, యాదగిరి, ఎజాజ్, అబిషేక్, హమాలి సంఘం ప్రధాన కార్యదర్శి దానం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవీ దేవతల పూజా మహోత్సవంలో పాల్గొన్న మేయర్



దేవీ దేవతల యంత్ర ప్రతిష్ఠామహోత్సవంలో పాల్గొన్న భక్తులు

నిజాంపేట్, ఫిబ్రవరి12 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి స్ప్రింగ్ విల్లా కాలనీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రీవెంకటేశ్వర స్వామి, సీతారామచంద్ర లక్ష్మణ ఆంజనేయ, శివ నందీశ్వర గణపతి యంత్ర, ధ్వజ, శిఖర ప్రతిష్ఠామహోత్సవ వేడుకల్లో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయ ర్ మాట్లాడుతూ ఎంతో భక్తి,శ్రద్ధలతో వైభవంగా ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న స్ప్రింగ్ విల్లా అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ వేడుకలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొర్రా దేవి ముదిరాజ్,స్ప్రింగ్ విల్లా కమ్యూనిటీ అధ్యక్షుడు బొర్రా చందుముదిరాజ్, జనరల్ సెక్రెటరీ నరేందర్‌రెడ్డి,డైరెక్టర్ శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు,వెంకటేశ్వర్లు, కృష్ణ, అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్‌లకు సమున్నత స్థానం



శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎంపికైన డాక్టర్ బండ ప్రకాశ్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్

నార్సింగి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారానికి వెళ్తున్న బండ ప్రకాశ్ ముదిరాజ్‌కు ముదిరాజ్ ప్రతిని ధులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తలారి మల్లేష్ ముదిరాజ్ తన అనుచర గణంతో కలిసి వెళ్లి బండ ప్రకాశ్‌ను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ముదిరాజ్‌లకు సమున్నత స్థానం లభిస్తుందన్నారు. మా జాతిరత్నమైన బండ ప్రకాశ్‌ను శాసన మండలి వైస్ ఛైర్మన్‌గా నియమించడం మాకు గర్వంగా ఉందన్నారు. మరింత మంది ముదిరాజ్‌లు రాజకీయంలో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. ముదిరాజ్‌లు ఆర్థికంగా బలపడేందుకు సీఎం కేసీఆర్ కోట్లాది చేప పిల్లలను ఉచితంగా చెరువుల్లో పెంచేందుకు సహకరిస్తున్నారన్నారు. ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగంలో ముదిరాజ్‌లకు అవకాశాలు లభిస్తే సత్తా చేటేందుకు సిద్దంగా ఉన్నారని మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరి ముదిరాజ్ పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటా : మంత్రి తలసాని



మంత్రి తలసానికి అభినందనలు తెలుపుతున్న కాచిబౌలి బాధితులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: ఆపద సమయంలో తమకు అండగా ఉండి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన మంత్రి తలసాని శ్రీనివాస్‌ను ఎల్లప్పుడు మర్చిపోలేమని కాచిబౌలి బాధితులు తెలిపారు. మినిస్టర్ రోడ్డులో ఇటీవల అగ్ని ప్రమాదం ఘటనలో బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందించినందుకు ఆదివారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అభినందనలు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో తమను సురక్షిత ప్రాంతాలకు తరలించి 20 రోజుల పాటు వసతి, భోజన సౌకర్యం కల్పించిన ఏకైక వ్యక్తి మంత్రి తలసాని అని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి తలసానికి స్థానికులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తలసాని మాట్లాడుతూ సనత్ నగర్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ప్రజలకు ఎలాటి ఇబ్బందులు ఎదురైనా వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు.

## మేడ్చల్ జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి



బడ్జెట్ సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

నిజాంపేట్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జీహెచ్ఎం సీ పరిధిలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానల ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. మేడ్చల్ జిల్లాలో మెడికల్ కళాశాల లేదని,సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని 20ఎకరాల హెచ్ఎంటీ స్థలంలో మెడికల్ కళాశాల ఏర్పాటు కృషి చేయాలని మంత్రి హారీష్‌రావుకు విన్నవించారు. కుత్బుల్లాపూర్ నియోజ కవర్గంలో పలు ప్రాంతాల్లో బస్తీ దవాఖానలు ఏర్పా టు చేశామని, కానీ గాగిల్లాపూర్ గ్రామంలో పేదలను దృష్టిలో ఉంచుకొని బస్తీ దవాఖాన ఏర్పాటుకు సహకరించాలని కోరారు. అదే విధంగా మేడ్చల్ జిల్లాలో ఆశావర్కర్ల పోస్టులను భర్తీ చేసేందుకు చొరవ చూపాలని మంత్రి హారీష్‌రావును కోరారు. అనంతరం హారీష్‌రావు స్పందిస్తూ బస్తీ దవాఖానలో సుమారు 57రకాల పరీక్షలు చేస్తున్నామని, వీటిని 134కు పెంచుతున్నామని, ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.800ఖర్చు చేసే లిపిడ్ ప్రొఫైల్,థైరాయిడ్ పరీక్షలను ను బస్తీ దవాఖానలో ఉచితంగా అందిస్తున్నామన్నారు. అదే విధంగా ఆశా పోస్టులను త్వరలోనే భర్తీ ప్రకటన జారీ చేస్తామని,మేడ్చల్ జిల్లాలో ఆశా పోస్టులు ఎక్కువ ఖాళీలు ఉన్నందున 974పోస్టులు, హైదరాబాద్‌లో 323, రంగారెడ్డి జిల్లాలో 243పోస్టులను ఈనెలలో భర్తీ చేస్తామన్నారు.

బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసిన నాటి నుంచి ఇప్పటి వరకు కోటి మందికి వైద్య సేవలు అందాయని, ఈ బడ్జెట్ సమావేశాల్లో రూ.200కోట్లు పొందుపరచామని, ఏప్రిల్ నెలలో న్యూట్రిషన్ కిట్లను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పంపిణీ ప్రారంభిస్తామన్నారు. మేడ్చల్ జిల్లాలో మెడికల్ కళాశాలతో పాటు గాగిల్లాపూర్‌లో బస్తీదవాఖాన కూడా ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

## శ్రీశైలంలో తీగల అతిథి గృహం ప్రారంభం



కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశైలంలో అతిథి గృహాన్ని ప్రారంభించిన తీగల కృష్ణారెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం శ్రీశైలంలో ఆదివారం తీగల అతిథి గృహం ప్రారంభమైంది. హైదరాబాద్ నగర మాజీ మేయర్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఆయన సోదరుడు స్వర్గీయ తీగల కృపాకర్‌రెడ్డిలు తమ తల్లిదండ్రులైన తీగల రాంరెడ్డి, పార్వతమ్మల జ్ఞాపకార్థం శ్రీశైలంలో అతిథిగా గృహాన్ని నిర్మించారు. అయితే ఆదివారం తీగల కృష్ణారెడ్డి చేతుల మీదుగా అతిథి గృహం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో టికెఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ తీగల హరినాథ్‌రెడ్డి, ట్రెజరర్ తీగల అమర్‌నాథ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితారెడ్డి, టిఆర్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ తీగల నితీష్‌రెడ్డి, టిఆర్ఆర్ హై స్కూల్ కరస్పాండెంట్ తీగల దినేష్‌రెడ్డి, తీగల కుటుంబీకులు తీగల అరుంధతి, రత్నమాల, తులసిరెడ్డి, మోనారెడ్డి, అనితారెడ్డిలతో పాటు బి.హరితారెడ్డి, ఎన్.నీలిమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధార్మిక సేవల సుధాకరుడు రమణాచారి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: అంతర్జాతీయ తెలుగు సంఘం, ఫాస్ ఫిలిం సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వాహక సంస్థ అధినేత, సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ కె.వి.రమణాచారిని ఘనంగా సత్కరించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ విశ్వతెలుగు వారికి చిరపరిచితులు అని, తెలుగు భాషా, సంస్కృతి, సాహితయ కళలు, ధార్మిక సేవలు సుధాకరుడు రమణాచారి అని అన్నారు. సర్వజనహితులు అని అన్నారు. ఈ కారక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు భుజంగరావు, కలవెండి కెఎస్.మూర్తి, పి.యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలి : జంపన ప్రతాప్



ఫిస్ట్‌బాల్ విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న జంపనతాప్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: క్రీడాకారులు ప్రతి రోజు ప్రాక్టీస్ చేస్తే ఆరోగ్యంగా ఉండడంతో పాటు అంతర్జాతీయ క్రీడా పోటీల్లో ఎదుగుతారని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, అంతర్జాతీయ వెట్రన్ అథ్లెటిక్ క్రీడాకారుడు మర్రి లక్ష్మారెడ్డిలు తెలిపారు. శ్రీపతి వెంకట్‌రావ్ మెమోరియల్ ట్రస్ట్, తెలంగాణ ఫిస్ట్‌బాల్ బాల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రెండురోజుల పాటు నిర్వహించిన ముగింపు వేడుకలకు వారు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఫిస్ట్‌బాల్ ఫైనల్ పోటీల్లో ఆర్ఆర్.టీమ్, హైదరాబాద్ టీమ్‌లు ఫైనల్‌కు చేరుకున్నాయి. అదే విధంగా హైదరాబాద్ జట్టుపై రంగారెడ్డి జట్టు విజయం సాధించింది. వరంగల్ సెయింట్ ఫీటర్స్‌పై హైదరాబాద్ జట్టు విజయం సాధించింది. ఫిస్ట్ బాల్ పోటీలకు అత్యంత ఆదరణ పెరిగింది.

## ఆర్.విశ్వనాథ్‌కు 'ఘంటసాల శతజయంతి పురస్కారం'

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: జీపీ.ఆర్ట్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పద్మశ్రీ ఘంటసాల శతజయంతి సందర్భంగా 'మధుర భావాల సమమాల' పేరుతో సినీ సంగీత విభావరి కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ప్రముఖ గాయకులు, సంగీత దర్శకులు ఆర్.విశ్వనాథ్‌కు 'ఘంటసాల శతజయంతి పురస్కారం' ఆత్మీయ సత్కార కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రముఖ గాయకుడు, స్వరకిన్నెర చింతపూడి త్రినాథరావు హాజరై సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త ఎల్‌పి.రావు, తహశీల్దార్(గుమ్మడిదల) సుజాత, గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి, ఘంటసాల గానసభ అధ్యక్షుడు డాక్టర్ కె.వి.రావు, పాత్రికేయులు మహ్మద్ రఫీ, నిర్వాహక సంస్థ అధ్యక్షుడు పి.నాగేంద్రరావు, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయనీ గాయకులు పాడినపాటలు అందరిని అలరించాయి.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

### ఫైట్‌మాస్టర్స్ రామ్‌లక్ష్మణ్



సమావేశంలో మాట్లాడుతున్న ఫైట్‌మాస్టర్ రామ్‌లక్ష్మణ్

ఎల్.బి. నగర్, ఫిబ్రవరి 12 ప్రభా తవార్త: ఆధ్యాత్మిక చింతనతోనే మాన సిక ప్రశాంతత లభి స్తుందని సినీ ఫైట్ మాస్టర్ రామ్ లక్ష్మణ్‌లు పేర్కొ న్నారు. ఆర్కేపురం లోనీ వాసవి ఆధ్యా త్మిక కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన పిరమిడ్ మెడిటేషన్ శాటిలైట్‌ను వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందల ఎండ్ల నుండే భారతదేశంలో మెడిటేషన్ జీవనంలో ఒక భాగంగా ఉన్నదని అన్నారు. ఆధ్యాత్మికతతో ఒత్తిడి తగ్గుతుందని, తద్వారా జీవన విధానంలో ఎన్నో మంచి మార్పులు వస్తాయన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో ఈ ఛానల్ ప్రగతి పథంలో దూసుకు వెళ్తుందన్నారు. ప్రతి మానవుడు ఆరోగ్యంగా ఉండాలనేదే లక్ష్యంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో దట్ల హనుమంత రాజు, మారం శివప్రసాద్, రాందాస్, దీప్తి, బాలకృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు దేశానికే ఆదర్శం

### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్



దళిత బంధు కింద మంజూరైన పత్రాలను లబ్దిదారుడికి అందిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: దళితబంధు దేశానికే ఆదర్శమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నా రు. దళితుల అభ్యు న్నతికి సిఎం కెసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని ఆది వారం గాంధీనగర్ డివిజన్‌కు చెందిన బత్తుల కిరణ్‌కు దళితబంధు కింద మంజూరైన వాహనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్, నేతలు ముఠానరేశ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, మారిశెట్టి నర్సింగరావు, గుండు జగదీశ్, రవిశంకర్‌గుప్త, ఎస్టీ.ప్రేమ్, పున్న సత్యనారాయణ, పిఎస్.శ్రీనివాస్, రాజ్‌కుమార్, జహంగీర్, వెంకటేశ్, చందు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, బడ్జెట్‌లో కూడా ఈ పథకానికి రూ.17,700కోట్లను కేటాయించడం అభినందనీయన్నారు.

## స్వరఘనాపాటి గరికిపాటి వెంకటప్రభాకర్‌చే 'స్వర రాగావధానం'

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: వంశీ ఇంటర్నేషనల్, ఎస్ఎస్.మ్యూజిక్ అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో శుభోదయం గ్రూప్ సమర్పణలో గానవిద్యాప్రవీణ, స్వరశుభాకర, స్వరఘనపాటి గరికిపాటి వెంకటప్రభాకర్‌చే 'స్వర రాగావధానం' కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో 23న నిర్వహించబోతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రావణ్‌కుమార్ హాజరవుతారని, కార్యక్రమంలో విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరామ్, శుభోదయం గ్రూప్ అధినేత కలపటపు లక్ష్మీప్రసాద్, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం, ఆలిండియా రేడియో డైరెక్టర్ వి.ఉదయశంకర్, వంశీ ఇంటర్నేషనల్ అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ డాక్టర్ వంశీ రామరాజు, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశిష్ట అపూర్వ సంగీత సాహిత్య సమలంకృత అవధాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## సేవా దృక్పథం అవసరం: ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు


అల్వాల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: పేద మద్య తరగతి ప్రజలు వైద్య అవసరాలను సేవా దృక్పథంతో అందించాల్సి న అవసరం ఉందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. ఆదివారం ఓల్డ్‌అల్వాల్ లయోలా కళాశాల రోడ్డు వద్ద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఎమ్మెల్యే ప్రారంభించడం జరిగింది. అల్వాల్ వాసులకు అత్యాధుని వైద్య సదుపాయాలు వీటా ఆసుపత్రి అందించాలని మైనంపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి జితేందర్‌నాథ్ ఆసుపత్రి నిర్వాహకులు విట్టల్ సుభాష్ బిఆర్ఎస్ నేతలు సురేందర్‌రెడ్డి పరమేష్ నాగేశ్వరరావు కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



బేగంబజార్,ఫిబ్రవరి 12ప్రభాతవార్త: తొటి విద్యార్థుల కేరింతలు,హర్షధ్వనాల మధ్య ఉల్లాస భరిత వాతావరణంలో చినారులు భారతీయ కళా సాంస్కృతి వైభవాన్ని విభిన్న రకాల నృత్యాలతో ఎలుగెత్తి చాటెలా విభిన్న రకాల నృత్యాలను ప్రదర్శించిన తీరు అహుతులను లరించాయి. వివిధ రాష్ట్రాల సంప్రదాయా నృత్యాలను అద్భుతంగా,చక్కని అభినయం,హవబావాలతో ప్రదర్శించి ఆ బాలగోపాలాన్ని మంత్ర ముగ్దులు చేశారు. రాజధాని హోటల్‌లో గోమతి గ్రూపు ఆప గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. స్కూల్ కరస్పాండెంటెంట్ సంధ్యాబన్సాల్ సంప్రదాయంగా జ్యోతి ప్రజల్వన చేశారు. తెలుగు నాట పురుడు పోసుకున్న కూచిపూడి నృత్యాలను,భరత నాట్యం నృత్యం ఉత్సవాలకి ప్రత్యేక ఆకర్షణ నిలిచింది. పల్లె సంస్కృతిని ప్రతిబింబించేలా జానపదం, పిల్లల డిస్కో, పాశ్చాత్య విభిన్న రకాల స్టేపులతో ఆహుతులను ఆనందపర్చాయి. పిల్లలకు క్రీడలు, సాంస్కృతిక అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో వైభవంగా సాగిన మల్లన్న జాతర



వట్టినాగులపల్లిలో వైభవంగా జరిగిన మల్లన్న జాతరలో పాల్గొన్న పుర ప్రముఖులు నాగేష్ యాదవ్ తదితరులు

నార్సింగి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : గండిపేట్ మండల పరిధిలోని వట్టినాగులపల్లిలో ఆదివారం మల్లన్న జాతర వేడుకలు వైభవంగా సాగాయి. డోలు వాయిద్యాలతో సాంప్రదాయ ప్రకారం వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంపిటిసి, పుర ప్రముఖులు గొల్ల నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో సాగిన ఈ వేడుకలలో వందలాది మంది గ్రామస్థులు పాల్గొని భక్తిసాగరంలో ఒలలాడారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మల్లన్న భక్తిగీతాలాపనతో వట్టినాగులపల్లి దద్దరిల్లిపోయింది. మహిళలు తలంటు స్నానాలు చేసి మల్లన్నకు భక్తితో బోనాలు సమర్పించుకున్నారు. అగ్నిగుండం కార్యక్రమాన్ని తిలకించేందుకు ప్రజలు, యువకులు ఎగబడ్డారు. ఈ వేడుకల్లో పాల్గొన్న నాగేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతీ ఏటా మల్లన్న జాతరను వైభవంగా జరుపుకుంటామని, ఐదేళ్లకోమారు బీరప్ప జాతర, బోనాలు జరుపుకోవడం మా గ్రామంలో ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రజలందరూ ఈ మల్లన్న జాతరలో పాల్గొని ఆనందపరవశులయ్యారని తెలిపారు. కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తుండడం వలన ఏటేటా మల్లన్న వేడుకలు చేస్తున్న వారి సంఖ్య పెరుగుతూ వస్తుందన్నారు. సోమవారం సౌడమ్మ జాతర, బోనాల వేడుకలు నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శిశుపాల్‌సింగ్, మాజీ ఉప సర్పంచ్ భగువాన్‌సింగ్, గణేష్‌సింగ్, మర్రి వేణుగోపాల్‌రెడ్డి తదితరులతో పాటు వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్టు



సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్టు రాస్తున్న విద్యార్థులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: హైదరాబాద్ శివార్ల లోని బాలాపూర్ చౌరస్తాలో ఆదివారం విద్యార్థులకు కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్టును నిర్వహించారు. స్థానిక శ్రీ వాగ్దేవి జూనియర్ కాలేజీలో ఈ అభ్యాస్ అకాడెమీ, లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సహకారంతో నిర్వహించిన ఈ 9వ రాష్ట్ర స్థాయి కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ సందర్భంగా లార్డ్స్ గ్రూపుల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, అభ్యాసన్ అకాడెమీ సిఇఓ డాక్టర్ ఫణి పవన్, వాగ్దేవి జూనియర్ కాలేజీ డైరెక్టర్ రవికుమార్, నర్సింహారెడ్డి తదితరులు టెస్ట్ పేపర్లు, ఓఎంఆర్ షీట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల కు పరీక్ష ల పట్ల ఆందోళనలు లేకుండా చేసి వారిలో ఆత్మస్థైర్యం నింప డానికి ఈ టెస్టు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ టెస్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఏప్రిల్ 16న రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారాలు అందిస్తామని తెలిపారు.

## పుస్తెమట్టెల పంపిణీ

రాయపోల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : నిరుపేద కుటుంబంలోని ఆడబిడ్డ పెళ్లికి పుస్తెమట్టెలు అందజేసి తన దాతృత్వం చాటుకున్నారు. బిఆర్ఎస్ మండల ప్రధాన కార్య దర్శి ఇప్ప దయాకర్ ఆదివారం మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వధువు రక్షణ వివాహ నిమిత్తం పుస్తెమట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లా వేళాల అండగా ఉంటానని తెలిపారు. ఉమ్మడి దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా ఇప్పటీ వరకు 81 మంది నూతన వధువులకు పుస్తెమట్టెలు అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతానని తెలిపారు. పుస్తెమట్టెలు అంద జేసిన దయాకర్‌కు కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలను జాగృతం చేసేందుకే ప్రజా గోస బిజెపి భరోసా

### మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్



మాట్లాడుతున్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్

నాచారం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: ప్రజలను జాగృతం చేసేందుకే ప్రజా గోస బిజేపీ భరోసా కార్యక్రమాన్ని చేపట్టామని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ పేర్కొన్నారు. నేతాజీ శక్తి కేంద్రం ఇంచార్జి నాచారం డివిజన్ సమన్వయకర్త రాగిరి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాచారం నేతాజీ విగ్రహం భవానినగర్ కూడలిలో పెద్ద ఎత్తున బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేస్తూ ముందుకెళ్లాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. దేశంలో 9 ఏళ్ల ప్రధాని నరేంద్రమోది పాలనకు ఒక్క మచ్చకూడా లేకుండా పనిచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, లోకేష్, డివిజన్ అధ్యక్షులు ప్రకాష్, సీనియర్ నాయకులు పద్మారెడ్డి, రవినాయక్, గోపాల్‌రెడ్డి, అనిత, వినోద్, హనుమంత్ బిరాధర్, నవీన్, చంద్రమౌళి, రాజి రెడ్డి, రవికాంత్, దయాగౌడ్, నవీన్‌గౌడ్, మంజు వాణి, వరలక్ష్మితో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం ఖాయం



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న పిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం ఖాయమని టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపా లిటీ పరిధిలోని కొత్తపేట్ వార్డులకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం అమరేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన లక్ష్మీ నారాయణ, శ్రీకాంత్, మల్లేష్, చాంద్ పాష, కృష్ణ, భువనేశ్వర్, గోవర్ధన్, శ్రీనివాస్, ఆనంద్, కిరణ్, శ్రీనివాస్ తదితరులకు కాంగ్రెస్ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాల కెసిఆర్ నిరంకుశ పాలన పట్ల ప్రజలు విసిగిపోయి ఉన్నారనీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ వైపే ప్రజలు మొగ్గుచూపి అధికారంలోకి తెస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సి పాలిటీ కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు అహ్మద్ బామ్, డిసిసి మాజీ కార్యదర్శి వంగేటి మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయులు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ జోడోయాత్ర



రామంతాపూర్‌లో గుంతలు తవ్విన రోడ్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో హాత్ సే హాత్ జోడో యాత్ర జోరుగా సాగుతోంది. యాత్రలో భాగంగా ఆదివారం రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో డివిజన్ అధ్యక్షుడు కాలేరు జైనవీన్, ఉప్పల్ యూత్ అధ్యక్షుడు అకారపు అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన యాత్రలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూయాత్ర చేపట్టినట్లు తెలిపారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పాలనలో ప్రజలు విసిగి పోయారని అన్నారు. పేద ప్రజలకు మేలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న యాత్రకు సంఘీభావంగా కాంగ్రెస్ పార్టీ ఉప్పల్‌లో యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి తౌఫిక్, పిసిసి కార్యదర్శి పసుల ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కంది ఆగిరెడ్డి, బిళ్లకంటి యాదయ్య, గడ్డం లక్ష్మారెడ్డి, సుర్వి మురళీగౌడ్, బాలయ్య, గడ్డం నరసింహా, శ్రీనివాసాచారి, మదర్‌వలీ, లుకాస్, మురళీకృష్ణ, కాలేరు జైనవీన్, కొంపల్లి బాలరాజు, ప్రకాష్‌రెడ్డి, అమరేశ్వరి, లింగంపల్లి రామకృష్ణ, అకారపు అరుణ్, శివ, సంపత్, మాధవి, విజయ,అనసూయ పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : రామంతాపూర్‌లో పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ రాములు తెలిపారు. 11 కెవి లక్ష్మినారా యణ నగర్ ఫీడర్ పరిధిలోని ఐడిఏ ఉప్పల్ పరిధిలో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. లక్ష్మి నారాయణకాలనీ పరిధిలోని అరవింద్‌నగర్, నేతాజీనగర్, చర్చికాలనీ, గాంధీనగర్, బాలా జీనగర్, శ్రీరామకాలనీ, రాజేంద్రనగర్, శ్రీరమణపురంలో ఉదయం పది గంటల నుంచి రెండు గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తామని తెలిపారు. అదే విధంగా చర్చికా లనీ ఫీడర్ పరిధిలోని రామంతాపూర్ ప్రగతినగర్, ఇందిరానగర్, మార్కండేయ దేవాల యం, సత్యనారాయణస్వామి దేవాలయం, భరత్‌నగర్, ఆనంద్‌నగర్, పోచమ్మ ఆల యం పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఈ అసౌకర్యాన్ని గమనించాలని సూచించారు.

## మహాశివరాత్రి, శివుడి చరిత్రను తెలిపేందుకు ప్రచారానికి బయలుదేరిన బ్రహ్మకుమారీస్ ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మిరామన్‌గౌడ్

సైఫాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: మహా శివరాత్రిని పురస్కరించుకుని దాని విశిష్టతను పరమ శివుడు చరిత్రను, గొప్పతనాన్ని ప్రజలకు వివరించేందుకు ఆదివారం బ్రహ్మకుమారీస్ సంస్థ యాత్రను ప్రారంభించింది. ఈ యాత్రను హిమాయత్ నగర్‌లోని ఆశ్రమం ఎదుట స్థానిక కార్పొరేటర్ మహాలక్ష్మిరామన్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పరమశివుడు చరిత్ర, శివరాత్రి విశేషాలను నేటి నుంచి శివరాత్రి వరకు బ్రహ్మకుమారీస్‌లు విస్తృతంగా ప్రచారం చేయనున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దోమల్‌గూడలోని ఎవి కాలేజీ ఎదురుగా 20 అడుగుల శివలింగ దర్శనం ఈ నెల 17వ తేదీ సాయంత్రం 6.30 గంటల నుంచి, 18వ తేదీ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరుగుతుందని చెప్పారు. శివరాత్రి మహోత్సవాలు ఈ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్రహ్మకుమారి మాట్లాడుతూ మానవుల్లో పెరిగిపోతున్న అజ్ఞానం అనే చీకటిని తొలగించడానికి పతిత పావనం, దివ్యజ్యోతిర్లింగ సృష్టికర్తయిన శివపరమాత్మ ఈ కలియుగ అజ్ఞానమనే అంధకారంలో సాధారణ మానవ శరీరంలో దివ్య అవతరణగావించి సత్యగీతా జ్ఞానాన్ని సహజ రాజయోగమును బోధించుచున్నారని తెలిపారు.

## సమస్యల పరిష్కారంలో కెసిఆర్ విఫలం : ఎన్వీఎస్ఎస్



హబ్సిగూడలో బిజెపి ప్రజా గోస, బిజెపి భరోసా యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్, కార్పొరేటర్ చేతన

ఉప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్రం ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు బిజెపి హబ్సిగూడ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జీ న్యాలకొండ సుమన్‌రావు ఆధ్వర్యంలో గాంధీ గిరిజన బస్తీలో ప్రజా గోస, బిజెపి భరోసా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ కక్కిరేణి చేతన పాల్గొని ప్రసంగించారు. ప్రజా గోస, బిజెపి భరోసా ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు తెలియజేసే విధంగా పార్టీ నేతలు కృషి చేయాలని సూచించారు. అంతకు ముందు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కనావత్ రాజు, బోనాతు రమేష్, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

రాయపోల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : చత్రపతి శివాజీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంపిపి కల్లూరి అనిత శ్రీనివాస్, జడ్పీటిసి లింగాయపల్లి యాదగిరి, బిఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట్‌గౌడ్, జిల్లా అరే క్షత్రియ సంఘం అధ్యక్షులు భూపతిరావులు అన్నారు. మండల పరిధిలోని పెద్దఅరేపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని వారు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజ్ మహారాజ్ ఎన్నో యుద్దాలలో విజయం సాధించారని పేర్కొన్నారు. అంతకు ముందు గ్రామంలో డప్పు చప్పుళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అరేపల్లి గ్రామ అరే కుల క్షత్రియ సంఘం అధ్యక్షులు రవి, ఉపాధ్యక్షులు రాజు, కృష్ణ, స్వామి, శ్రీకాంత్, మల్లేశం, కిరణ్, పద్మరావు, వెంకట్రావ్, జాని, వివిధ పార్టీల నాయకులు రాజిరెడ్డి, రజినీకాంత్, గణేష్,జిల్లా అరే సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దుబ్బాక, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ డబుల్ బెడ్ కాలనీలో ఇంటి మెట్లు ఎక్కుతుండగా జారి పడి తీవ్ర గాయాలకు గురైన పెంటి రాజలింగం గాంధీలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి ఈనెల 9న రాజలింగం ఇంటి మెట్లు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలిజారి పడి తీవ్ర గాయాలకు గురైనట్లు తెలిపారు. వెంటనే చికిత్స నిమిత్తం 108లో సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించినట్లు తెలిపారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం గాంధీ అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వివరించారు.

# పేద,మధ్యతరగతి కుటుంబాలకు శిక్షణ ఎంతో అవసరం

### స్కిల్ డెవలప్‌మెంట్, ఉపాధి శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన కావ్యారెడ్డి



పాన్‌బజార్ కమ్యూనిటీ హాలులో శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యారెడ్డి, కార్పొరేటర్ సుచిత్రా శ్రీకాంత్‌లు

బేగంపేట ఫిబ్రవరి 12,ప్రభాతవార్త : దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యారెడ్డి అన్నారు. ఆదివారం రాం గోపాల్‌పేట డివిజన్ పరిధిలోని పాన్‌బజార్ కమ్యూనిటీ హాలులో అటల్ బిహారీ వాజ్ పేయ్ ఫౌండేషన్ ప్రోత్సాహంతో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో 15వ స్కిల్ డెవలప్‌మెంట్ మహిళలకు స్వయం ఉపాధి శిక్షణా కేంద్రాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్యారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి ఉపాధి శిక్షణ ద్వారా మహిళలు వారు ఎంచుకున్న పనిలో నైపుణ్యం సాధించి ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మూడు నెలల పాటు అందించనున్న ఈ శిక్షణ వారికెంతగానో ఉపయోగపడుతుం దన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా మొత్తం 150శిక్షణా కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. ఈ శిక్షణలో లబ్ది పొందిన మహిళలు వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలన్న అభిప్రాయాన్ని, ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేసారు. శిక్షణ పూర్తయిన అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల అందజేస్తామన్నారు. ఆ సర్టిఫికెట్ల ద్వారా బ్యాంకులలో రుణాలు కూడా పొందవచ్చాన్నారు. ప్లేస్‌మెంట్ల ద్వారా కూడా ఉద్యోగ అవకాశాలని కల్పించే విధంగా తాము అండగా నిలుస్తామన్నారు. కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణా కేంద్రాన్ని రాం గోపాల్‌పేట లో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీరె సత్యనారాయణ(శ్రీకాంత్), డివిజన్ అధ్యక్షులు ఆకుల ప్రతాప్ పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు ముందుకు రావాలి : శ్రీగణేష్



6వ వార్డు తవాయిపురలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు,డాక్టర్లు ముందుకు రావాలని కంటోన్మెంట్‌కు చెందిన ప్రముఖ నాయకుడు ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఆదివారం తవాయిపురలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ ముషీరాబాద్ కేర్ ఆసుపత్రి, శ్రీగణేష్ పౌండేషన్ సంస్థల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, బిపి,షుగర్ వంటి వివిధ రకాల వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గత 12 సంవత్సరాల నుంచి కంటోన్మెంట్ ప్రజలకు అండగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేందర్, డాక్టర్ కిరణ్, డాక్టర్ రాంచందర్ సాగర్, డాక్టర్ మొహినుద్దీన్, స్థానిక నాయకులు షేక్ ఖాజా, మధు, అవినాశ్, రాఖేశ్, సైదులు, శ్రవణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 300 మంది రోగులకు వైద్యపరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## సామూహిక వివాహాల్లో పాల్గొన్న నాయకులు



రాజస్థాన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు సిక్‌వాల్ సమాజ్ అధ్యక్షులు నందకిషోర్‌వ్యాస్‌బిలాల్

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి12 ప్రభాతవార్త: రాజస్థాన్‌లోని బిల్‌వారలో జరిగిన సామూహిక వివాహ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సిక్‌వాల్ సమాజ్ అధ్యక్షులు,అదిత్యచారిట్రబుల్‌ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు నందకిషోర్ వ్యాస్ బిలాల్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్‌కిషర్‌వ్యాస్ బిలాల్‌ను తలపాగపెట్టి మెమెంటోను అందచేసి సన్మానించారు.

## ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

బెజ్జంకి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. అదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. గత కొద్ది రోజుల నుంచి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కవ్వంపల్లి సత్యనారాయణ ఇంటింటికి తిరుగుతూ మండల ప్రజలను పక్క దోవ పట్టిస్తూ బిఅర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యేపై అసత్య అరోపణలు చేయడం సరికాదన్నారు. మండలంలో కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్దేమిటో అయన నిరూపించాలన్నారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నేతృత్వంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దళితబంధు పథకం ద్వారా ఎంతో మంది దళిత కుటుంబాల్లో వెలుగులునింపిన ఘనత బిఆర్ఎస్ సర్కారుదేనని తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసే ప్రజలు రెండు సార్లు బిఆర్ఎస్‌కు పట్టం కట్టారని గుర్తు చేశారు. సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంజీవరెడ్డి, సర్పంచ్‌లు జెల్ల ఐలయ్య, నాయకులు లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్‌గుప్తా, మల్లేశం, దీటి రాజు, రవి, కిష్టయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

దుబ్బాక, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేట–భూంపల్లి మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిద్దిని శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా అలాగే పెంటి రాజలింగం మృతి చెందగా అనారోగ్యంతో బాధపడుతున్న గుర్రం స్వామి కుటుంబీకులను అదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోలిపేట సుజాతరామలింగారెడ్డి పరామర్శించి ఓదార్చారు. అమె వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వృద్దుల త్యాగాలను మరువరాదు.. నిర్లక్ష్యం చేయరాదు

### సినీ నటుడు ఉన్ని కృష్ణ విజ్ఞప్తి



వృద్ధ మహిళలకు ఉచితంగా నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఉన్ని కృష్ణ

సైఫాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : సమాజాన్ని, కుటుంబాలను క్రమశిక్షణతో ఉన్నతమైన మార్గంలో నడిపించిన వృద్దులను నిర్లక్ష్యం చేయడం తగదని సినీ నటుడు ఉన్ని కృష్ణ (అఖండ) సూచించారు. వృద్దుల సేవలను వినియోగించుకుని వారి అవసరాలు తీరిన తరువాత వదిలివేయడం క్షమించరాని నేరమన్నారు. శ్రీకర సత్య సేవా సహకార సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడక్కడ వృద్దులకు ఉచింగా నిత్యావసర వస్తువులను పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రేమానురాగాలకు దూరమైన వృద్దుల జీవిన స్థితిగతులను ప్రతిబింభించే అంశాలను రూపొందించి ప్రేక్షక సమాజాన్ని ఆలోచింప జేయాలని ఆయన కళాకారులను కోరారు. దేశంలో ఎంతో మంది కళాకారులు వారు జీవితాలను సామాజిక చైతన్యం కోసం త్యాగం చేసి చివరి రోజుల్లో ఆర్థికపరమైన సమస్యలతో పోరాడుతున్న వృద్ధ కళాకారులను గుర్తించి అదుకునేందుకు ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని ఉన్ని కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ, సభ్యుడు మనిగండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే శారీరకంగా మానసికంగా ఎంతోగానే దోహదం చేస్తుంది

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : కరాటే శారీరకంగా మానసికంగా ఎంతోగానే దోహదం చేస్తుందని కరాటేనే ప్రతి విద్యార్థి విధిగా నేర్చుకోవాలని శ్రీవాణి టెక్నో స్కూల్ కరస్పాండెంట్ సి. హెచ్. సత్యం అన్నారు. జపాన్ కరాటే అసోసియేషన్ సిద్దిపేట జిల్లా కరాటే అసోసియేషన్ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్ శ్రీవాణి టెక్నో స్కూల్‌లో 25 మంది కరాటే చిన్నారులకు ఈ బెల్ట్ గ్రేడింగ్ నిర్వహించారు. కరాటే బెల్ట్ గ్రేడింగ్ న్యాయ నిర్ణేతలుగా జిల్లా చీఫ్ రాచకొండ అంజనేయులు సమక్షంలో పోటీలు నిర్వహించారు.

## దళితుల జీవితాలలో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్



దళిత వాడలో బస యాత్రలో పాల్గొన్న గడ్డం శ్రీనివాస్‌యాదవ్

అఫ్జల్‌గంజ్,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ దళితుల జీవితాలలో వెలుగులు నింపుతున్నారని జి.జి.వై.ఎఫ్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. జాంబాగ్ డివిజన్ లోని శాంతినగర్,రహీమ్‌పురబస్తీ బస్తీలో గడ్డం గంగాధర్ ఫౌండేషన్ అద్వర్యంలో 6వ విడత దళిత వాడలో బస యాత్రను ప్రారంభించారు. ఈయాత్రలో గడ్డం శ్రీనివాస్‌యాదవ్ ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ అరవ విడత బసయాత్ర ద్వారా ఇప్పటి వరకు 1200 మంది విద్యార్దులకు ఉచిత విద్యను అందించేందుకు పేర్లును నమోదు చేసుకున్నట్లు తెలిపారు. దళితవాడ బస యాత్రకు గోషామహల్ నియోజకవర్గంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. దళితులు సామాజిక వర్గాన్ని గౌరవంగా బతికేందుకు వారి కోసం దళిత బంధు పథకాన్ని తీసుకువచ్చి వారి జీవితాలల్లో వెలుగు నింపుతున్నట్లు తెలిపారు. పోటి పరీక్షల్లో పాల్గొనే అభ్యర్దులకు జి.జి.వై.ఎఫ్ నుంచి ఉచిత శిక్షణ,ఉపాధి కల్పన అందిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో జాంబాగ్ డివిజన్ శాంతినగర్ వెల్ఫేర్ కమిటి ప్రతినిధులు దశరథ్,నరేందర్,సుదర్శన్, శివతో పాటు బస్తీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్


**వార్త CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, BUDHI PRAKASH, S/o punam chand Toshniwal have changed my name to BUDHI PRAKASH TOSHNIWAL for all future purposes.

(Ro.No. 53295)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


**IN THE DEBTS RECOVERY TRIBUNAL-2**
**1ST FLOOR, TRIVENI COMPLEX (PALACE HEIGHTS) ABIDS, HYDERABAD- 500 001**
**O.A.No.572 of 2022**

**Between:**
CANARA BANK, ASSET RECOVERY MANAGEMENT BRANCH, SECUNDERABAD. **...Applicant**

**AND**

M/s. Share Microfin Limited and Others **...DEFENDANTS**

04. SAMLL INDUSTRIES DEVELOPMENT BANK, Represented by its Authorized Signatory, Micro Finance Branch, 101,1st Floor, Hermitage Office Complex, Next to HACA Bhavan, Hill Fort Road, Saifabad, Hyderabad-500 004.
06. STATE BANK OF INIDA,Represented by its Authorized Signatory Commercial Branch, Ashoka My Home Chambers, S.P.Road, Secunderabad-003.
32. BNP Paribas, Represented by its Authorized Signatory, BNP Paribas Trend Set Towers, 101, Ground Floor, H.No.8-2-269/10, Road No.12, Banjara Hills, Hyderabad.
34. M/s.Asmitha Microfin limited, Represented by its Authorized Signatory, 1-2-58, Plot No.1-3, N-Block, Kakatiya Nagar, Habsiguda, Hyderabad- 500 007.

**SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED.**

Take Notice the Applicant Bank has instituted an application under Section 19 of Recovery of the Debts Due to Bank and Financial Institutions Act, 1993 against you for the recovery of a sum **Rs.30,20,51,735.02ps** therein together with current and future interest and other relief's. The above application is now posted to **27.03.2023 at 10.30AM** at 1st Floor, Triveni Complex (Palace Heights), Abids, Hyderabad-500 001, in the forenoon in person or by a pleader/Advocate duly instructed as to why the relief prayed for should not be granted. Take notice that in case of default the above application will be heard and determined in your absence.Given under my hand the seal of this Tribunal in this the 04th day of February, 2023.

**//BY ORDER OF THE3 TRIBUNAL//**
**REGISTRAR,**
**DEBTS RECOVERY TRIBUNAL-II,**
**HYDERABAD**

**IN THE COURT OF THE HON'BLE II CHIEF JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD.**
**O.S.NO. 28 OF 2023**

**Between:**
SRI NISHANT RAJ AND ANOTHER **...PLAINTIFFS**

**AND**

Sri Govind Prasad Rajgarhia and others **...DEFENDANTS**

To
All Concerned **(Defendant No. 6)**

Please take notice that the Plaintiffs have filed the above suit for Declaration against the Defendants in respect of suit schedule properties, Hyderabad-Secunderabad Properties i.e.,

**SCHEDULE-E PROPERTY**

All that House Property bearing Municipal No. 8-2-293/82/J-III/24, consisting of Ground and First Floors, on Plot No.24-III, admeasuring 716 Square Yards, situated at Road No. 76, Jubilee Hills, Hyderabad, vide Doc No.2161/2016, Dt: 02.05.2016 and bounded by: North :Plot No.23, South : Plot Nos. 25 and 26, East : 9.15 Mts. Wide Road, West : Open Space.

**SCHEDULE-F PROPERTY**

All that Residential Flat bearing No. 1-8-300/IVA/C31, Flat No. C-31, Type IV-A on the Second Floor of Bharani Complex, having a plinth area of 870 Sq. Ft. along with undivided share of land admeasuring 14 Sq. Yards, situated at Sir Ronald Ross Road, presently known as Minister Road, Secunderabad, vide Doc No.1226/2012, Dt: 30.07.2012 and bounded by: North : Flat No.D-30, South : Lobby & Flat No.C-32, East : Flat No.C-39, West : Open to Sky.

**SCHEDULE-G PROPERTY**

All that Residential Flat bearing No. 1-8-300/IVA/D-38, Flat No. D-38, Type IV-A on the Second Floor of Bharani Complex, having a plinth area of 870 Sq. Ft. along with undivided share of land admeasuring 14 Sq. Yards, situated at Sir Ronald Ross Road, presently known as Minister Road, Secunderabad, vide Doc No.1225/2012, Dt: 30.07.2012 and bounded by: North : Lobby & Staircase, South : Flat No.C-39, East : Open to Sky, West : Flat No. D-30.

to declare that Plaintiff No. 1 is the absolute owner of the Schedule Properties being the successor and legal heir of Late Smt. Kusum Devi. Hence any person having any objection may appear before this Hon'ble Court on 27.02.2023 at 10.30.a.m either in person or through an Advocate. Otherwise, the matter will be decided in favour of the Plaintiffs.

**BY ORDER OF THE COURT**
**M/S. HARI HARA KUMAR**
**V. LAXMI NARSIMHA RAO**
**B. BHASKARA REDDY**
**P. KRISHNA PRASAD,K. SUNIL SINGH**
**ADVOCATES**
H.NO.1-9-319/1/A,Vidyanagar, Hyderabad-44.

## ఈనెల 15 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త) :** ఈనెల 15 నుంచి మార్చి 2 వరకు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు రంగారెడ్డిజిల్లా డీఐఈఓ ఎక్యానాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించన్నుట్లు, విద్యార్థులు పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లు సంబంధిత కాలేజీ నుంచి పొందగలరని ఆయన ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని, విద్యార్థులు సకాలంలో హాజరై పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తారని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులకు హాల్‌టికెట్లు అందజేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా పరీక్షలు సజావుగా జరిగేవిధంగా అన్ని ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యావేక్షించాలని ఆయన మండల స్థాయి అధికారులకు సూచించారు.

## మహేశ్వరంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

**మహేశ్వరం, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త) :** మహేశ్వ రం నియోజకవర్గం పరిధిలోని అమీర్‌పేటలో 17వ శివపార్వతుల కళ్యాణోత్సవ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ద్వాదశ జ్యోతిర్లింగాల మహపడిపూజ మహోత్సవం ఎంతో వైభ వంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుం చి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ ఉత్సవాల్లో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్ కన్వీనర్ బండి మధుసూదన్‌రావు, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌యాదవ్, చంద్రమౌళీ, గల్ల శ్రీకాంత్‌పటేల్, అగీరు ప్రవీన్‌గుప్త, శ్రీనివాస్, నరేష్, ప్రసాద్, వంశీ, నరేష్, సతీష్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాకుడు దేప భాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు

# షర్మిల ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం

### పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇబ్రహీం
### షర్మిలమ్మ పాదయాత్రలో పాల్గొన్న షాద్‌నగర్ నాయకులు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త) :** వైఎస్సార్ షర్మిలమ్మ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ నిర్విరామంగా పాదయాత్ర చేస్తున్నారని వైఎస్సార్ టీపీ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం అన్నారు. ఆదివారం వైఎస్ షర్మిలమ్మ జనగామ జిల్లా అమ్మాపూర్ నుంచి వెల్దండ మీదుగా చేస్తున్న పాదయాత్రకు మద్దతుగా షాద్‌నగర్ నియోజక వర్గం నుంచి ఎం.డి.ఇబ్రహీం ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో షాద్ నగర్ వైఎస్సార్‌టీపీ పార్టీ నాయకులతో తరలి వెళ్లి వైఎస్ షర్మిల మ్మతో కలిసి పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేట ర్ ఎం.డి.ఇబ్రహీం స్థానిక మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన వల్ల ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నిరంతరం అందిస్తామన్న కరెంటు అరకొరగా అందిస్తూన్నారని అన్నారు. దేశంలోనే నిరంతరం కరెంటు అందజేస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమే అని ప్రగాల్బాలు పలికే బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు ఉట్టి బూటకపు మాటలేనని, రైతులు వారి సమస్యలు చెబుతుంటే అర్థమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ చూపిన దారిలో వైఎస్ షర్మిలమ్మ నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తుందని, ఆమె వెంటే ప్రతి వైఎస్సార్‌టీపీ కార్యకర్త ఉంటాడని అన్నారు. రాష్ట్రంలో నేడు అన్ని వర్గాల వారు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇకనైనా అధికార బీఆర్ఎస్ పార్టీ ఉట్టిమాటలు కట్టిపెట్టి ప్రజలకు సరైన న్యాయం చేయాలని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో వచ్చే ఎన్నికల్లో ప్రజలే బీఆర్ఎస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు గోపినాయక్, షాద్‌నగర్ టౌన్ అధ్యక్షుడు డేవిడ్ రాజు, సాయికృష్ణ, రాము, ఎలికట్ల బిక్షాపతి, మదన్‌మోహన్‌యాదవ్ తదితరులు వైఎస్ షర్మిలమ్మ పాదయాత్రలో పాల్గొన్నారు.



షర్మిలమ్మతో కలిసి పాదయాత్ర చేస్తున్న షాద్‌నగర్ వైఎస్సార్‌టీపీ నాయకులు

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణం

### హాజరైన రాష్ట్ర బీసి కమిషన్ సభ్యులు, జడ్‌పిటిసి



కల్యాణంలో పాల్గొన్న జడ్‌పిటిసి ధారాసింగ్

**పెద్దేముల్,పిబ్రవరి 12, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని గొట్లపల్లి శివాలయంలో ఆదివారం శివపార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివపార్వతుల కల్యాణం సందర్బంగా శివాలయానికి రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఆదివారం ఉదయం 6 గంటలకు అగ్నిగుండం, అభిషేకం, 9 గంటలకు బోనాలు, 11.30 గంటలకు శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. శివపార్వతుల కల్యాణానికి ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హజరై కల్యాణాన్ని కన్నులారా వీక్షించారు. ఇట్టి కార్యక్రమానికి హజరైన రాష్ట్ర బీసి కమీషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, జడ్‌పిటిసి ధారాసింగ్ మాట్లాడుతూ శివపార్వతుల ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైన అవలీలగా తొలగిపోతాయని అన్నారు. ఆలయ ధర్మకర్త మల్లప్ప స్వామి మాట్లాడుతూ శివపార్వతుల కల్యాణానికి హజరైన భక్తులందరికి భగవంతుడి కరుణ కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంక నర్సిములు, సీనియర్ నాయకులు గొట్లపల్లి కుర్వ శేఖర్, చంద్రప్ప, బంటు అనంతయ్య, కుర్వ శ్రీశైలం, బసంతురెడ్డి, మహిపాల్‌రెడ్డి, చిన్న నర్పప్ప, మోడే నర్సప్ప, గోనూర్ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేసింది గోరంత..
# చేయాల్సింది కొండంత

### - అభివృద్ధిని నిరూపిస్తే దేనికైనా రెడీ
### -అంబేద్కర్ సాక్షిగా చర్చకు సిద్ధమన్న కాంగ్రెస్ నేతలు


**నందిగామ ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందిగామ గ్రామ పంచాయతీని అభివృద్ధి చేశామని టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు గొప్పలు చెప్పడం మానుకోవాలని ఇప్పటివరకు చేసింది గోరంత అయితే చేయాల్సింది కొండ ఉందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన నందిగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎవరు ఎంత అభివృద్ధి చేశారో తేల్చుకుందాం రండని ఎంపిటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లే కుమార్‌గౌడ్, నందిగామ సింగిల్ విండ్ ఉపాధ్యక్షుడు జంగ రజనీకాంత్‌లతో పాటు పలువురు మహిళలు కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులతో కలిసి రచ్చబండ చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సింలు యాదవ్ మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన దళితబంధును అర్హులను పక్కన పెట్టి బలిసినోళ్లకు ఇచ్చారని ఎంపిసిటీ కొమ్ముకృష్ణ అనడంలో తప్పేముందన్నారు. నిలువునీడలేని, భూమి,బుట్టలేక పూటగడువని నిరుపేదలకు ఇవ్వాలని చెబితే నాలుక కోసే స్తారా? ఇదేక్కడి రాజనీతి అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో నిరుపేదలు లేరా? వారికిస్తే మాకేమి అభ్యంతరం లేదన్నారు. దళితబంధుకు మేం వ్యతిరేకం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏమిచేసిందని మా నాయకులను బెదిరిండం, ఆరాచకాలు సృష్టించడం పోలీస్ కేసులు నమోదు చేయిస్తే బయపడే వారే వరు లేరన్నారు. ఎంపిటిసీలు కొమ్ముకృష్ణ, దేపల్లే కుమార్ గౌడ్‌లు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పార్టీ కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్రమిచ్చిన పార్టీ కాంగ్రెస్సేనని బిఆర్ఎస్ నాయకుల గుర్తు తెచ్చుకోవాలన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ భూములిచ్చింది,ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరంటు, ఆరోగశ్రీ, రైతురుణమాఫీ,ఎస్సీ,ఎస్టీసబ్‌ప్లాన్,గరీబీ హటావో ద్వారా నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపింది కాంగ్రెస్సేనన్నారు. ఆనాటి నుంచి ఈ నాటివరకు కాంగ్రెస్ చేసిన అభివృద్ధిపనులున్నాయన్నారు. సర్పంచ్ పదవి నుంచి సీఎం దాకా అధికారంలో ఉన్న మీరు అభివృద్ధి చేయండి మేముస్వాగతిస్తున్నామన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడం, అక్రమాలు సృష్టించడం బీఆర్ఎస్ పార్టీనైజామన్నారు. అంతిరెడ్డి గూడను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయమని ప్రభుత్వం ఆదేశాలు జారీచేస్తే అధి కాకుండా ఆపింది మీరుకాదా? అని ప్రశ్నించారు. సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కేంద్రం ఇచ్చి గ్రామ పంచాయతీ నిధులను చెప్పాపట్టకుండా సీ కాజేయం అభివృద్ధిని అడ్డుకోవడం కాదా? గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి మూడు నెలలనుంచి జీతాలివ్వక వారు ఏమి కొనలేక తినలేక పస్తులుండటం అభివృద్ధా? అని ప్రశ్నించారు. మచ్చలేని మా నాయకుడు వీర్లపల్లి శంకర్‌పై నిందలు వేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీసెల్ కన్వీనర్ బొమ్మగళ్ల నర్సింహ్మా, సుమన్, అనంతయ్య, బాలమణి, శ్రీశైలం, యాదగిరి, జయమ్మ, మల్లమ్మ, టి.జంగయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అబేద్కర్ చౌరస్తా వద్ద చర్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ప్రజలు కోరుకుంటే ఎమ్మెల్యేగా పోటి చేస్తా

### డీసీసిబి చైర్మెన్ మనోహర్‌రెడ్డి



మాట్లాడుతున్న డీసిసిబి చైర్మెన్ మనోహర్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, పిబ్రవరి 12, ప్రభాతవార్త:** ప్రజలు కోరుకుంటే ఎమ్మెల్యేగా పోటి చేస్తానని డిసిసిబి చైర్మెన్ బి.మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం పరిగి మండలం గడిసింగాపూర్ శివారులోని ఫాంహౌస్‌లో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటానని పరిగి ప్రజలు కోరుకుంటే ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని అన్నారు. తన కోసం పార్టీ కోసం పనిచేసే ఎవరినైనా ఆదుకుంటానని చెప్పారు. కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తు పోస్టులు పెడుతు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. తాను ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని, దుష్ప్రచరాలను పట్టించుకోనని అన్నారు.తాను పరిగిలో ఒక పైసా కూడా సంపాదించుకోలేదని, తాను చేస్తున్న వ్యాపారంతో వచ్చిన డబ్బుతోనే పరిగి ప్రజలకు సేవా చేస్తానని తెలిపారు.అధిష్టానం ప్రజల అభిష్టం మేరకే నడుచుకుంటానని తెలిపారు. బిఎంఆర్ పౌండేషన్ ద్వారా సేవలను మరింత విస్తరిస్తామని అన్నారు.మేదావులు సలహలు ఇస్తే బిఎంఆర్ పౌండేషన్ ద్వారా ఎలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడానికైన సిద్దంగా ఉంటానని తెలిపారు. డిసిసిబి చైర్మెన్‌గా రైతులకు సేవ చేస్తున్నానని, రూ.800 కోట్ల ఉన్న డిసిసిబి టర్నోవర్‌ను తాను వచ్చాక రూ. 1600 కోట్లకు పెంచానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మెన్ కే.శ్రీనివాస్‌రెడ్డి, ఎఎంసి మాజీ చైర్మెన్ బాబయ్య, కుల్కచర్ల జడ్‌పిటిసి రాందాసు నాయక్, నార్మక్స్ డైరెక్టర్ పి.వెంకట్‌రాంరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ నాగరాజు, పరిగి మాజీ సర్పంచ్ దోమ రాంచంద్రయ్య, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు జి.అశోర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తమ పేరున రికార్డులు మార్పిడి చేసి పాస్‌బుక్కులు ఇవ్వాలని కోరుతున్న బాధితులు

## భూములకు పాస్‌బుక్కులు అందజేయాలి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త:** గత 30 సంవత్సరాల నుండి భూమిని సాగుచేస్తూ జీవనం సాగిస్తున్న భూమి తమకు చెందేలా పాస్‌బుక్కులు అందజేయాలని కోరుతూ బాధితులు ఆదివారం అధికారులకు పత్రికల ద్వారా విజ్ఞప్తి చేశారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ గ్రామానికి చెందిన దళితులు గ్రామంలోని సర్వేనెంబరు 196లో దాదాపు తొమ్మిది ఎకరాల 23 గుంటల భూమి ఉంది. ఇట్టి భూమిని గత 30 సంవత్సరాల ఇదే గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు సాగుచేసి జీవనం సాగిస్తున్నారు. ఇందులో గంగి ముత్తయ్యకు 33 గుంటల భూమి ఉండగా సాగుచేసి జీవనం సాగిస్తున్నారు. గతంలో ఉన్న పాత పుస్తకాల నుండి కొత్త పాస్‌బుక్కుల్లోకి రికార్డు మార్పిడి చేయలేదని ఈ విషయమై పలుమార్లు రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేసినా సమస్య పరిష్కరం కాలేదని అన్నారు. 1985, 1986 సంవత్సరాల నుండి రికార్డులు పరిశీలించి తమ కుటుంబాలకు తగు న్యాయం చేయాలని బాధితులు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. కొందరు భూములు 208, 238 సర్వేనెంబర్లలలో గల భూములను సర్వేనెంబరు 196లో చూపిస్తున్నారని అన్నారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు పూర్తి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు గంగి రాములు, గంగి గండయ్య, గంగి సంజీవఅధికారులకు విజ్ఞప్తి చేశారు.

## అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని అనుసరించాలి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 96వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త మీసాల అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో పోచారం మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు మోటుపల్లి శ్రీనివాస్, అయోధ్యలు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే బహుజనులకు రిజర్వేషన్ల ద్వారా పదవులు సిద్ధించాయని వారు పేర్కొన్నారు. ఈనెల 15న సంత్‌సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అరుణ్‌కుమార్ సంత్‌సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను వివరించారు. రాజ్యాంగ పీఠికపై నాయకులు ప్రమాణం చేశారు. మీ హృదయం స్వచ్ఛంగా ఉంటే మీ బాల్‌టబ్‌లోని నీరు పవిత్ర జలం అని రవిదాస్ మహారాజ్ మాటలను డి.భరత్‌కుమార్ సూక్తిగా చెప్పారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధాన కార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నాయకులు బండారు రాందాస్, రాజేశ్‌కుమార్, నవీన్‌కుమార్, గణేశ్, నారాయణ, సత్యనారాయణ, జంగయ్య, రూపేశ్‌కుమార్, నవీన్‌చంద్ర, వెంకటేశ్వరరావు, భగవానందరావు, సుదర్శన్ పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్టాపన

### బోనాల సమర్పణ..ప్రత్యేక పూజలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో ఆదివారం దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. 1వ వార్డు పరిధిలో నూతనంగా శ్రీనల్లపోచమ్మ, ఎర్రపోచమ్మ దేవాలయాన్ని నిర్మించి బైండ్ల పూజారుల మంత్రోచ్చారణాల మధ్య గ్రామదేవతల విగ్రహాలను ప్రతిష్టించారు. ఈనెల 5 నుంచి వరంగల్ పూజారుల బృందం అమ్మవార్ల కుంభ అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదివారం ఉదయం వి గ్రహావిష్కరణ గావించారు. అనంతరం ప్రజలు అమ్మవార్లకు బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవార్లకు నైవేధ్యం సమర్పించారు. గతంలో చెట్టుకింద చిన్నగా ఉన్న అమ్మవార్ల దేవాలయాన్ని అందరూ కలిసి పునర్ధరణ చేసి భారీ నిర్మాణం చేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, చిల్కూరి హేమలత గోపాల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని మామిడి, కొబ్బరి తోరణాలు, వివిధ రకాల పూలతో అలంకరించి విద్యుత్ దీపాలు వేశారు. సాంప్రదాయం ప్రకారం గ్రామస్తులు అమ్మవార్లకు మేకలు, కోళ్లను బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. పజాప్రతినిధులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవార్లను దర్శించుకోగా నేతలను సన్మానం చేశారు. మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకోగా నిర్వహకులు ఆయనను శాలువాతో సన్మానించారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంచార్జ మర్రి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు గౌడ్, చిల్కూరి హేమలత, కడుపొల్ల మల్లేశ్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, సొసైటీ డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొంతం బాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు కొంతం లక్ష్మారెడ్డి, నాయకులు కళ్లెం రవికాంత్‌రెడ్డి, గొల్లగూడెం భాస్కర్‌రెడ్డి, ధర్మారెడ్డి, యాదగిరిరెడ్డి, బర్ల రాధాకృష్ణ, పల్లె విజయ్‌గౌడ్, శశాంత్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నల్లపోచమ్మ, ఎర్రపోచమ్మ అమ్మవారికి పూజలు చేసిన కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, హేమలతగోపాల్‌రెడ్డి

## బీజేపీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల సభ్యత్వ నమోదు

**కొత్తూర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండల కేంద్రంలోని పాత జాతీయ రహదారిపై గల ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట ఆదివారం బీజేపీ నాయకుడు ఎర్రవల్లి నాగరాజుచారి ఆధ్వర్యంలో అర్హులైన ప్రజలకు ప్రధాన మంత్రి జాతీయ జన ఆరోగ్య రక్షణ యోజన పథకంలో భాగంగా లబ్దిపొందేదుకు ఆయుష్మాన్ భారత్ పథకంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా దాదాపు 502మంది ప్రజలు తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈసందర భంగా వారు మాట్లాడుతూ.... ప్రధాన మంత్రి ఆయు ష్మాన్ భారత్ నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ సీ ౦ం అనేది భారత ప్రభుత్వం యొక్క జాతీయ ప్రజారోగ్య బీమా నిధి అని ఈ పథకం దేశంలోని తక్కువ ఆదాయాన్ని సంపాదించే పేద ప్రజలకు ఆరోగ్య బీమా కవరేజికి ఉచిత ప్రాప్యతను అందిస్తుందని, దేశంలో దారిత్యరేఖకు దిగువన ఉన్న దాదాపు 50శాతం మంది ప్రజలు ఈపథకానికి అర్హులని తెలిపారు. ఈపథకాన్ని ఉపయోగించుకునే వ్యక్తులు వారివారి కుటుంబ వైద్యుడి నుండి వారి స్వంత ప్రాథమిక సంరక్షణ సేవలను పొందుతున్నారని, ఎవరికైన అదనపు సంరక్షణ అవసరమైనప్పుడు పీఎం-జెఏవై నిపుణుల చికిత్స అవసరమైన వారికి ఉచిత ద్వితీయ ఆరోగ్య సంరక్షణను, ఆసుపత్రిలో చేరాల్సిన వారికి తృతీయ ఆరోగ్య సంరక్షణను అందిస్తుందన్నారు. భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఈ పథకాన్ని 2018లోనే అమలులోకి తెచ్చా రని దాంతో దేశంలోని ఎంతోమంది పేద ప్రజలు ఈ పథకం ద్వారా లబ్దిపొందాలని, తెలంగాణ రాష్టంలోనే భరోసా నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ అలసత్వ వైఖరి వల్ల ఆలస్యంగా వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కుల, మత బేదాలు లేకుండా నేరుగా పేదల కోసం ఈ పథకాన్ని ప్రవేశపె ట్టిందన్నారు. దీంతో పాటు సుకన్య సమృద్ధి యోజన, ఫసల్ బీమా, సురక్ష బీమా లాంటి అనేక పథకాలను నేరుగా లబ్దిదారులకు మోడీ సారథ్యంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అందువల్ల రాష్ట్ర ప్రజలందరూ ఇప్పటికైనా తక్షణమే స్పందించి ఆయుష్మాన్ భారత్ పథకంలో తమతో పాటు తమ కుటుంబ సభ్యులందరి పేర్లను నమోదు చేసుకుని లబ్దిపొందాలన్నారు. ఈకార్య క్రమంలో శేఖర్‌గౌడ్, అరవింద్‌మీర్జా, నవీన్‌కుమార్, ప్రదీప్, సతీష్, మహేష్, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.



అయుష్మాన్ భారత్ సభ్యత్వ నమోదు పత్రాలు అందజేస్తున్న దృశ్య ం